జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 16 సోమవారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :284 వెల:రూ.1/- పేజీలు : 08

RNI No. TELTEL/2010/35558

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



జనజాతి గౌరవ్ దివస్‌ను ఘనంగా నిర్వహించాం


- జడ్పీ సీఈఓ చందర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జనజాతి గౌరవ్ దివస్ సందర్భంగా ఆదివారం కామారెడ్డి కలెక్టరేట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించినట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జడ్పీ సీఈఓ) చందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ చందర్‌తో పాటు గిరిజన శాఖ అధికారి సౌజన్య, హాస్టల్ సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఎంపిక చేసిన గ్రామాల్లో జనజాతి గౌరవ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.



మిగతా 2 లో



భూముల రీసర్వే ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలి

- భూ హద్దులు, రికార్డుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి
- అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు
- బాచన్ పల్లిలో రీ సర్వే ప్రక్రియ పరిశీలన

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :

భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం భీంగల్ మండలం బాచన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న రీసర్వే పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వేలో భాగంగా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం??భూ విస్తీర్ణాన్ని కొలవడం??సంబంధిత భూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. రీసర్వే సమయంలో ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం,హద్దులు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.



మిగతా 2 లో

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

గాంధారి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం చద్మల్ తండాకు చెందిన మాలి దేవిసింగ్ (తండ్రి జాలం) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదివారం స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా దేవిసింగ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం మాజీ ఎంపీటీసీ మాలోత్ శాంతాబాయి--రామ్‌నాథ్‌తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



మిగతా 2 లో



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నేటి పర్యటన వివరాలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 15

లింగంపేట: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సోమవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లోపాల్గొననున్నారు.మధ్యాహ్నం 12:30 గంటలకు లింగంపేటలోని జీపీఎస్ గార్డెన్స్‌లో లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాలకు చెందిన నూతన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం సాయంత్రం 4:30 గంటలకు ఎల్లారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన మైనారిటీ లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్నినిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొననున్నారు. ఆయా మండలాల లబ్ధిదారులు కార్యక్రమాలకు హాజరుకావాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

జనజాతి గౌరవ్ దివస్‌ను ఘనంగా నిర్వహించాం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జనజాతి గౌరవ్ దివస్ సందర్భంగా ఆదివారం కామారెడ్డి కలెక్టరేట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించినట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జడ్పీ సీఈఓ) చందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ చందర్‌తో పాటు గిరిజన శాఖ అధికారి సౌజన్య, హాస్టల్ సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఎంపిక చేసిన గ్రామాల్లో జనజాతి గౌరవ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం, త్యాగాలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జడ్పీ సీఈఓ చందర్ అన్నారు.



మొదటిపేజీ తరువాయి

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

గాంధారి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం చద్మల్ తండాకు చెందిన మాలి దేవిసింగ్ (తండ్రి జాలం) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదివారం స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా దేవిసింగ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం మాజీ ఎంపీటీసీ మాలోత్ శాంతాబాయి--రామ్‌నాథ్‌తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు, మాజీ ఎంపీపీ రాధ--బలరాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భజన్‌లాల్, మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే

జాజాల సురేందర్ పరామర్శ.. తక్షణ ఆర్థిక సాయం అందజేత

గాంధారి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం చేద్మల్ తండాలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన రాయిదాస్ మంగ్లూ కుటుంబాన్ని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం పరామర్శించారు. ప్రమాదవశాత్తు ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో కష్టాల్లో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబానికి తనవంతుగా తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో అధైర్యపడవద్దని, పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు, మాజీ ఎంపీపీ రాధా-బలరాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భజన్ లాల్,మండల నాయకులు,తండా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు .



అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

గాంధారి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)



గాంధారి మండలం చద్మల్ తండాకు చెందిన మాలి దేవిసింగ్ (తండ్రి జాలం) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదివారం స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా దేవిసింగ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం మాజీ ఎంపీటీసీ మాలోత్ శాంతాబాయి--రామ్‌నాథ్‌తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు, మాజీ ఎంపీపీ రాధ--బలరాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భజన్‌లాల్, మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :

భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం భీంగల్ మండలం బాచన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న రీసర్వే పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వేలో భాగంగా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం??భూ విస్తీర్ణాన్ని కొలవడం??సంబంధిత భూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. రీసర్వే సమయంలో ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం,హద్దులు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరి చూసుకోవాలని అన్నారు. భూ యజమానులకు ముందస్తు సమాచారం అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణంపై వారికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి వెంటదివెంట పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని, ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. రీసర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనసాగేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు.రీ సర్వే కోసం వినియోగిస్తున్న రోవర్ మెషిన్లను మరిన్ని జిల్లాకు తెప్పిస్తున్నామని, వీటిని వినియోగిస్తూ అదనపు బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని,ఉత్తమ పనితీరు కనబర్చే సర్వేయర్లకు ప్రతి నెల ప్రోత్సాహక బహుమతిగా నగదు పారితోషికాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, తహసీల్దార్ కిరణ్, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులున్నారు.



బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

23 మందికి పరీక్షలు.. ఐదుగురికి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు

బీర్కూర్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 23 మందికి రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించగా, ఐదుగురిలో షుగర్ స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించి మెరుగైన వైద్య పరీక్షలు, చికిత్స కోసం బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, మధుమేహ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నారాం ప్రవీణ్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ మేకల విఠల్, కిషోర్ ప్రభుదాస్, రవీందర్ జెట్టి, లయన్ మేరు భరత్, నాగరాజు టీచర్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా సివిల్ ఫుట్బాల్ టీం కు చంద్రయ్య ఎన్నిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

ఆల్ ఇండియా ఫుట్బాల్ టీం సర్వీస్ తెలంగాణ ఫుట్బాల్ తరపున అన్నారం వ్యాయామ ఉపాధ్యాయుడు కే. చంద్రయ్య ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా అక్టోబర్ 7 వ తేదీన ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఫుట్బాల్ సెలక్షన్ ట్రయల్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన కే. చంద్రయ్య కు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్,ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్ఉప సర్పంచ్ దయానంద్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీధర్, డివైస్ ఓ రంగా వెంకటేశ్వర్ గౌడ్జిల్లా లోని వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఫుట్బాల్ క్రీడాకారులు చంద్రయ్య ను అభినందించారు. అయితే ఈనెల 16 నుండి 24 తేదీ వరకు గోవాలో నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఫుట్బాల్ టోర్నమెంట్ కు తెలంగాణ జట్టు నుండి పాల్గొననున్నారు.ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రయ్యకు అభినందనలు తెలపడం జరిగింది.



టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా పోచమ్మ నియామకం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 15

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి(కుర్దు) గ్రామ టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా పోతరాజు పోచమ్మనునియమించినట్లు ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లింగంపేట మండల గ్రామ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు పోకల సాయిరాం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామగ్రామాన టీఆర్ఎస్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు కుమ్మరి రాజేందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు జై సింగ్, లింగంపల్లి గ్రామ అధ్యక్షులు కుమ్మరి సంతోష్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు సావిత్రి, మండల సెక్రెటరీ మహేందర్, రమేష్ ,స్వామి పోతరాజు రాజలింగం, సత్యం,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి హాకీ టోర్నీ విజయవంతం

- జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ జట్టు ఎంపిక - క్రీడాకారులకు ఎస్ఆర్ ఫౌండేషన్ అండ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి నవంబర్ 15

బీబీపేట మండలంలోని తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా గత మూడు రోజులుగా అట్టహాసంగా నిర్వహిస్తున్న 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల హాకీ టోర్నమెంట్ ఆదివారంతో ఘనంగా ముగిసింది.టోర్నమెంట్ చివరి రోజైన ఆదివారం నిర్వహించిన సెమీఫైనల్ పోటీల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్నగర్, హైదరాబాద్ జిల్లాల జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన జట్లు ఫైనల్కు చేరుకున్నాయి. ఫైనల్ పోరులో నిజామాబాద్, మహబూబ్నగర్ జట్లు తలపడగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని రాష్ట్రస్థాయి హాకీ కప్ ను కైవసం చేసుకుంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలవగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది.ఈ సందర్భంగా టోర్నమెంట్ పరిశీలకులు నిరంజన్ గౌడ్, కామారెడ్డి ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈద శ్రీధర్ విజేతలను ప్రకటించారు.టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంగాల ఆంజనేయులు నేతృత్వంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానం సాధించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా క్రీడాకారులకు బంగారు పతకాలు, ద్వితీయ స్థానం సాధించిన మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారులకు వెండి పతకాలు, తృతీయ స్థానం సాధించిన ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులకు కాంస్య పతకాలు అందజేశారు.







జాతీయ స్థాయి క్రీడాకారులకు ఎస్ఆర్ ఫౌండేషన్ అండ...!

రానున్న డిసెంబర్ 20వ తేదీ నుంచి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్లో నిర్వహించనున్న జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికా క్రీడాకారులను ఎంపిక చేశారు. జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలనే సంకల్పంతో ఎంపికైన రాష్ట్ర జట్టుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ప్రకటించారు. జాతీయస్థాయి పోటీలకు సిద్ధమయ్యే క్రీడాకారులకు అత్యుత్తమ నైపుణ్యాలతో కూడిన శిక్షణ అందించేందుకు ఎస్ఆర్ ఫౌండేషన్ తరఫున ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేయాలని, క్రీడాకారులకు అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించాలని తన ఫౌండేషన్ ప్రతినిధులకు ఆదేశించారు.శిక్షణ శిబిరం నిర్వహణతో పాటు క్రీడాకారులకు అవసరమైన అన్ని ఖర్చులను ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారానే పూర్తిగా భరిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు కప్ సాధించేలా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి జాతీయస్థాయిలో రాణించే అవకాశాలు కల్పించేందుకు ఎస్ఆర్ ఫౌండేషన్ ముందుకు రావడం పట్ల క్రీడాభిమానులు, క్రీడా నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వివిధ జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సహకరించిన ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, టోర్నమెంట్ పరిశీలకు నిరంజన్ గౌడ్, ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం, ఉమ్మడి పది జిల్లాల క్రీడాకారుణిలు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయి రహిత గ్రామంగా చిన్నమల్లారెడ్డిని తీర్చిదిద్దడమే లక్ష్యం

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- యువత భవిష్యత్తును కాపాడుకోవాలి
- గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ..

డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు గ్రామస్తుల ప్రతిజ్ఞ

కామారెడ్డి రూరల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

గ్రామాన్ని డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చిన్నమల్లారెడ్డి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా సాగుతూ డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని సైతం నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక సేవ వంటి మంచి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.డ్రగ్స్, గంజాయి రహిత గ్రామ నిర్మాణానికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీరాజు, ఆదర్శ పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు వడ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగోని లక్ష్మీరాజా గౌడ్, మాజీ సర్పంచులు రామగౌడ్, ఆనందరావు, ఉప సర్పంచ్ కుమార్, స్వప్న లక్ష్మీనారాయణ, సురేష్ సి ఆర్ పి చిరంజీవి గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





లారీ ఢీకొని వ్యక్తి మృతి - మనవడికి స్వల్ప గాయాలు


నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ నగరంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పీఎఫ్ కార్యాలయం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సిర్పూర్ నివాసి మేదరి లక్ష్మణ్ తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై రిపేర్ చేయించిన టీవీని తీసుకొని తన మనవడు శివానంద్ తో కలిసి సిర్పూర్ వైపు వెళ్తుండగా?లారీ అజాగ్రత్తగా, అతివేగంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మేదరి లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందగా,ఆయన మనవడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి లారీ డ్రైవర్ అన్సార్ ఖాన్ పై 5వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భార్యాపిల్లలను చూసేందుకు వస్తూ అనంతలోకాలకు

గాలిపూర్ గేట్ వద్ద ఘోర ప్రమాదం.. ఆటో డ్రైవర్ హుస్సేనీ దుర్మరణం సోదరుడికి తీవ్ర గాయాలు.. బాన్సువాడలో విషాద ఛాయలు





ఆటో డ్రైవర్ హుస్సేనీ అక్కడికక్కడే మృతి చెందగా, అతని సోదరుడు అబ్బుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వెంటనే బాన్సువాడ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



మారడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనతో బాన్సువాడలో విషాదం అలుముకుంది.

బాన్సువాడ, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

కుటుంబ సభ్యులను కలుసుకోవాలన్న ఆనందంతో హైదరాబాద్ నుంచి బయలుదేరిన ఓ వ్యక్తికి మార్గమధ్యంలోనే మృత్యువు ఎదురైంది. భార్యాపిల్లలను చూసేందుకు స్వగ్రామానికి వస్తున్న ఆటో డ్రైవర్ హుస్సేనీ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలం గాలిపూర్ గేట్ ప్రధాన రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది.నిజాంసాగర్ వైపు వెళ్తున్న తుఫాన్ వాహనం.. హైదరాబాద్ నుంచి బాన్సువాడకు వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో

ఇంటికి వస్తూ.. ఇంటిల్లిపాదిని శోకసంద్రంలో ముంచి..

హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ ర్యాపిడో సేవలు అందిస్తున్న హుస్సేనీ ఆదివారం సెలవు కావడంతో భార్య, పిల్లలను చూసేందుకు స్వగ్రామానికి బయలుదేరాడు. కుటుంబంతో ఆనందంగా గడపాలన్న ఆశతో వస్తున్న అతడిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. ఇంటికి చేరాల్సిన వ్యక్తి విగతజీవిగా

హాకీ జాతీయ స్థాయి టోర్నీకి ఎంపిక

- హాకీలో మెరిసిన తెలంగాణ బాలికలు

కామారెడ్డి ప్రతినిధి (ప్రజా జ్యోతి)నవంబర్ 15

బీబీపేట మండలంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన 70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల హాకీ టోర్నమెంట్ లో జాతీయస్థాయి హాకీ టోర్నీకి తెలంగాణ రాష్ట్ర హాకీ జట్టును ఎంపిక చేయడం జరిగిందని టోర్నమెంట్ పరిశీలకు లు నిరంజన్ గౌడ్, కామారెడ్డి ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈద శ్రీధర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంగాల ఆంజనేయులు తెలియజేశారు. ఇట్టి ఎంపికలో సాక్షిత, లోహిత, మల్లేశ్వరి, కే రక్షిత, బి సంధ్య, కే సంధ్య, డి పవళి, ఎన్ అక్షయ, జి శ్రీ జనని, ఈ మనస్విని, పి మహేశ్వరి, జె నందిని, ఐ జ్యోతిర్మయి, బి ప్రసన్న, పి అనూష, ఎస్ ఇప్సితారెడ్డి, ఏ వర్షిని, పి లాప్సిక, పి కీర్తి, బి యశస్విని, ఎన్ శరణ్య, సిహెచ్ రిషిక, ఏ దర్శిని, సోనాక్షి లు ఎంపికయ్యారని తెలియచేశారు.



22న జరిగే ఎర్రన్న సంతాప సభను జయప్రదం చేయండి

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :



ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రజల మనిషి అమరుడు అగ్గు ఎర్రన్న సంతాప సభను ఈనెల 22న ఆదివారం మోపాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, సంతాప సభకు అధిక సంఖ్యలో రైతు కూలీలు ప్రజలు హాజరుకావాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ ఆర్ భవన్ లో ఎర్రన్న సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంతాప సభకు ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హాజరవుతున్నారని అన్నారు. అగ్గు ఎర్రన్న బతికున్నంత కాలం రైతాంగ ఉద్యమాలలో, ప్రజా ఉద్యమాలలో, పనిచేశారని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతు పంటలకు గిట్టుబాటు ధరలు రావాలని ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావాలని జరిగిన పోరాటంలో ప్రత్యక్షంగా ఎర్రన్న పాల్గొన్నారు. రైతులపై ప్రజలపై ముక్కు పిండి కరెంటు చార్జీలను పెంచుతూ అమలు చేయ చూస్తున్న విధానాలను విరమించుకోవాలని పోరాడిన గొప్ప నాయకుడని వారన్నారు. తానున్న ప్రాంతానికి సాగు తాగునీరుకై మధ్యలో ఆగిపోయిన మంచి 21 ప్యాకేజీ పనులకు తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ఉద్యమించిన గొప్ప రైతు నాయకుడు ఎర్రన్న అని భూమయ్య అన్నారు. ఎర్రన్న జరిపిన పోరాటాలను మననం చేసుకొని రాబోయే రోజుల్లో బలమైన రైతు ఉద్యమ ఉద్యమాలు నిర్మించినప్పుడే ఆయనకు అర్పించే ఘనమైన నివాళులని ఆయన అన్నారు. అందుకని ఈ నెల 22న నిర్వహించే సంతాప సభకు ఎర్రన్న అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, బంధువులు, ప్రజలు, అధిక సంఖ్యలో హాజరుకావాలని భూమయ్య కోరారు.

హార్వెస్టర్ ఢీకొని రైతు మృతి

డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఫిర్యాదు

గాంధారి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)



హార్వెస్టర్ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ రైతు బలయ్యాడు. ఈ ఘటన గాంధారి మండలంలోని కర్ణంగడ్డ తండా, సున్నంగండి శివారు ప్రాంతంలో శనివారం చోటుచేసుకుంది.ఎస్. ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం..పోతంగల్ కలాన్ గ్రామానికి చెందిన గొల్ల బ్రహ్మావెన్ ఫిర్యాదు మేరకు.. ఆయన తండ్రి గొల్లపల్లి మల్లేష్ శనివారం ఉదయం 10 గంటల సమయంలో తన వ్యవసాయ పొలంలో మొక్కజొన్న పంట కోత పనులు చేయిస్తున్నారు. ఈ క్రమంలో టీఎస్18 ఎ 0248 నంబర్ గల హార్వెస్టర్‌ను నడుపుతున్న డ్రైవర్ బంటి నిర్లక్ష్యంగా యంత్రాన్ని నడిపి మల్లేష్‌ను ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మల్లేష్ మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై గాంధారి ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ మహేందర్ తెలిపారు.



బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :



ఇందూర్ పట్టణంలోని గిరిజన వసతి గృహంలో బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజన ఆరాధ్య దైవం, భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా నాయకులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీ ఓం సింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం, వారి ఆత్మగౌరవం కోసం బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో గిరిజన బిడ్డలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కెలుత్ పీర్ సింగ్ నాయక్ చౌహాన్, రాథోడ్ సుందర్ సింగ్ నాయక్, ఉపాధ్యక్షుడు రవి నాయక్, వసతి గృహ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ లో బాలల ప్రజావాణి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :



బాలల హక్కుల వారోత్సవంను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఈ నెల 16న ప్రత్యేకంగా బాలల ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ప్రతి సోమవారం యధావిధిగా కొనసాగే ప్రజావాణితో పాటే 16న బాలల ప్రజావాణి కొనసాగుతుందని అన్నారు. ప్రత్యేక బాలల ప్రజావాణిలో బాలబాలికలు విద్య, వైద్యం, రవాణా, సంక్షేమం తదితర సమస్యలను అర్జీల ద్వారా తెలియజేయవచ్చని సూచించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులచే సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బాలల ప్రజావాణికి వచ్చే పిల్లల సౌకర్యార్థం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు.

ఆలయ నిర్మాణానికి సుభాష్ రెడ్డి ఆర్థిక సహకారం హామీ

సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి అండగా నిలుస్తా

అవసరమైనంత మెటీరియల్ అందిస్తా

గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యుల వినతికి సానుకూల స్పందన



కామారెడ్డి రూరల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో జై జగదాంబ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పనులను చేపట్టేందుకు గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రముఖులు సుభాష్ రెడ్డిని కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.వారి విజ్ఞప్తికి సుభాష్ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైనంత వరకు మెటీరియల్ అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా ఆలయం అభివృద్ధి చెందాలని, భవిష్యత్ తరాలకు భక్తి భావన, ఆధ్యాత్మిక చైతన్యం కలిగించేలా ఆలయ నిర్మాణం జరగాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి దాతలు, గ్రామస్తులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, వార్డు సభ్యులు రూప్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ గోవింద్, గ్రామ పెద్దలు మాన్ సింగ్, శంకర్, రవి, రాజు, హుస్సేన్, కిషన్, గ్రామ యువకులు గోపాల్, నందు, ప్రవీణ్, జయంధర్ తదితరులు పాల్గొన్నారు.

తాటిపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ పనులు ప్రారంభం

సిరికొండ, ప్రజా జ్యోతి

సరికొండ మండల కేంద్రంలోని తాటిపల్లిలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ఆదివారం సర్పంచ్ మాలావత్ శీలా భాయి, ఉప సర్పంచ్ దేవేందర్ వార్డు సభ్యులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు సబ్ స్టేషన్ పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు



జన ఔషధీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

- యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలి

- జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :

నిజామాబాద్ జిల్లాలోని గండ్ర క్రికెట్ మైదానంలో రితేష్ పటేల్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన జన ఔషధీ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. వివిధ ప్రాంతాలకు చెందిన క్రికెట్ జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నాయి. ఆర్మూర్‌కు చెందిన సల్లు క్రికెట్ అకాడమీ,కామారెడ్డికి చెందిన ఆర్ సీసీఏ అకాడమీ మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో సల్లు క్రికెట్ అకాడమీ విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన సల్లు క్రికెట్ అకాడమీకి ట్రోఫీతో పాటు జట్టు క్రీడాకారులకు మెడల్స్ అందించారు. ఈ టోర్నమెంట్‌లో ఆద్యంతం నిలకడగా రాణించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కార్తికేయ మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా, ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన లక్ష్మీనివాస్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని,విజయం సాధించిన వారు మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని, ఓటమి పాలైన వారు నిరుత్సాహపడకుండా పట్టుదలతో సాధన చేయాలని సూచించారు. యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

జన ఔషధీ సేవలు వినియోగించుకోవాలి

ప్రజలకు నాణ్యమైన మందులను అతి తక్కువ ధరలకు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన ప్రజారోగ్య రంగంలో గొప్ప మార్పుకు నాంది పలికిందని పల్లె గంగారెడ్డి పేర్కొన్నారు. కేవలం ఆరోగ్య రంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాసేవతో పాటు సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం జన ఔషధీ వేదికగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

రితేష్ పటేల్ కృషి అభినందనీయం

రితేష్ పటేల్ చొరవతో నాలుగు రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్‌ను





విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని పల్లె గంగారెడ్డి అన్నారు. స్థానిక క్రీడాకారులకు మంచి వేదిక కల్పిస్తూ, వివిధ ప్రాంతాల జట్ల మధ్య పోటీలు నిర్వహించడం ద్వారా యువ ప్రతిభను ప్రోత్సహించడంలో రితేష్ పటేల్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మరిన్ని క్రీడా,సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన నిర్వాహకులు, క్రీడాకారులు, సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.

భూకబ్జాలపై విచారణ జరపాలి

కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్

ధర్పల్లి (ప్రజా జ్యోతి) నవంబర్ 15

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలపై ప్రభుత్వ యంత్రాంగం విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు మండల కేంద్రంలో ఆదివారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అనుచరులు పెద్ద మొత్తంలో ప్రభుత్వ రెవెన్యూ భూములను కబ్జా పెట్టి బినామీ పేర్లతో పట్టాలు పొందడానికి కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు అలాంటి భూములకు పట్టాలు మంజూరు చేయవద్దని అధికారులను కోరారు అలాంటి భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు మండలంలోని వివిధ గ్రామాలలో వందలాది ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు వివరాలు వెల్లడించారు చల్లగరిగ గ్రామ రెవెన్యూ పరిధిలోని 89 బై ఆ 89 బై ఆ 185 / 3 88 / ఈ సర్వే నంబర్లలో సుమారు 165 ఎకరాల భూమి బిఆర్ఎస్ నాయకుల కబ్జాలో ఉందని ఇదే శివారులోని 88 సర్వే నంబర్ లో 30 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి కబ్జాకు గురైందని ఆరోపించారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య సీనియర్ నాయకుడు మిట్టపెల్లి గంగారెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు



ఒడ్డెరాజుల కళా నైపుణ్యం

'సింహాచల దేవాలయం'

శ్రీ సింహాచల క్షేత్రంలో ఈనాడు మనకు కనిపిస్తున్న ఆలయ స్వరూపం,దాని నిర్మాణ విశేషాలు,నిర్మాణము చేసిన మహనీయులు ఒక పరిశీలన గురించి తెలుసుకోవాలి ప్రపంచ చరిత్రకారులు.ఒడ్డెరాజుల చరిత్ర,సంస్కృతి,సంప్రదాయాలు మేధావి వర్గం ఆలోచన చేయాలి.నిక్కచ్చిగా ఉన్న చరిత్రను కాల గర్భంలో కలిపేసి పుక్కిటి పురాణాల చరిత్రలను లోకానికి పరిచయం చేసారు.ఒడ్డెరాజుల పరిపాలన ప్రపంచంలో తిరుగులేని చరిత్రను తిరగ రాసుకున్నారు.ఇంతటి గొప్ప తెలుగు రాజులు పాలన మరెక్కడా చూడలేరు.అలాంటి వాతిలో శ్రీ సింహాచల క్షేత్రం చాలా అపురూపమైనది,అబ్బురమైనది,విలక్షణమైన క్షేత్రం.సింహగిరి పడుకున్న సింహంలా బాసిస్తున్న పర్వతం.ఇక్కడ ప్రకృతి రమణీయకత నాన్యత్ర దర్శనీయం.ఇక ఆలయం మాటకొస్తే జిలుగుకు సింహాచలం అని పూర్వ వ్యవహారం.జిలుగు మువ్వంపు శిల్పాల కానాచి సింహాచలం.ప్రస్తుతం మనకు దర్శనమిస్తున్న ఆలయం క్రీస్తు శకం 1268వ సంవత్సరంలో సూర్యవంశ వడియరాజు లాంగుల నరసింహ దేవగజపతి ఆజ్ఞ మేరకు, ఆఖ్తాయి సేనాపతి నేతృత్వంలో విమానం,కలశ స్థాపన,ముఖ మండపం, నాట్య మండపం,తిరుచుట్టు మాల్యా నిర్మాణం పూర్తి చేసినట్టు ఆలయ కుడ్యాలపై ఉన్న శాసనాల్లో 55వ స్తంభంపై చెక్కిన శాసనం ద్వారా తెలియ వస్తుంది. ఈ నిర్మాణం పూర్తి చేసి కలశాభిషేకం చేసిన మహనీయులు ఆఖ్తాయి సేనాపతి తనకు నియమించిన కార్యమును పూర్తి చేసిన శుభ సందర్భంగా 45 గంధ మాడలు శ్రీవారి భండారనికి సమర్పిస్తూ వాటిని ఎలా ఎలా వినియోగించాలో నిబంధనలను కూడా చేశారు. ఈ శాసనం శ్రీవారు బండారానికి ఎడమ వైపున ఉన్న ఉన్న స్తంభంపై ఉంది.

ఆలయ నిర్మాణం కళ నైపుణ్యం

ఈనాడు మనందరం దర్శిస్తున్న అద్భుతమైన ఆలయాన్ని నిర్మాణాన్ని సంకల్పించిన శ్రీ వీర నరసింహాదేవ గజపతి, ఆలయాన్ని తన ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్మింప చేసిన ఆఖ్తాయి సేనాపతినీ ఆలయ నిర్మాణం పూర్తయి కలిసాభిషేకం చేసిన తిథి అయిన కార్తీక శుద్ధ పంచమి తిథి నాడు తలుచుకోవడం మన కనీస ధర్మంగా భావిస్తూ ఇంత అపురూపమైన శిల్ప సంపదను మనకు అందించిన శ్రీ వీర నరసింహునకి మనమంతా స్మరించుకోవాలిసిన అవసరం ఉంది.కార్తీక శుద్ధ పంచమి తిథిని ప్రస్తుత ఆలయ శిల్పకళా నైపుణ్యంకు వీర శ్రీ నరసింహదేవ గజపతి వారి గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందా!..వీర శ్రీ లాంగుల నరసింహ గజపతిరాజు 1238 నుంచి 1264 వరకు కళింగ రాజ్య పాలన చేశారు.తన పాలనా కాలంలో వీరు తీసుకున్న నిర్ణయాలు చర్యల వలన 400 సంవత్సరాల పాటు కళింగ రాజ్యం విదేశీయుల హస్తగతం కాకుండా ఉంది.వారి ఆస్థాన పండితులైన విద్యాధర పండితులు వారిని కీర్తిస్తూ యవనబని బల్లవ,హం వీరమని మర్దక,దుర్గా పుత్ర, పురుషోత్తమ పుత్ర అని సంబోధించారు.తురుష్క దండయాత్రలు నిర్జించి, బెంగాల్ నవాబులు దించి సువిశాలమైన సుసంపన్నమైన కళింగ సామ్రాజ్యాన్ని వారు స్థాపించారు.తురుష్కుల పై విజయానికి చిహ్నంగా కోణార్క్ దేవాలయాన్ని 1258 లో వారు నిర్మాణం కావించారు.

వీరు శ్రీకూర్మ దేవాలయాన్ని కూడా నిర్మాణం కావించారు. గజపతి బిరుదులు వహించిన మొట్టమొదటి చక్రవర్తి కాకతీయ గణపతి దేవునితో చేసిన యుద్ధం వారి చివరి యుద్ధం తన తండ్రి కాలం నుంచి ఉన్న సరిహద్దు సమస్యను పరిష్కరించి తన తండ్రి ఆనంగ భీమని కాలములో కాకతీయుల వశమైన భూభాగాన్ని దక్కించుకుని గోదావరి తీరాన్ని కళింగ సామ్రాజ్య సరిహద్దుగా చేసుకున్నారు.

ఒడ్డెరాజులు దేవాలయ నిర్మాణాల ఔన్నత్యం

కాకతీయుల యుద్ధం తరువాత శ్రీకూర్మం సింహాచలం దేవాలయం సందర్శన కావించారు.అప్పటికే నిర్మాణమై దివ్య క్షేత్రంగా భాసిల్లుతున్న సింహాచలానికి విమాన నిర్మాణానికి ఆజ్ఞలు ఇచ్చి నిర్మాణ పర్యవేక్షణ కావించారు.1264 సంవత్సరంలో వారి చివరి శాసనం శ్రీకూర్మం



దేవాలయంలో లభించింది.వారి తుదిశ్వాస సింహాచలంలో విడిచారని,వారి వారసుడు భాను దేవుని పట్టాభిషేకం సింహాచలంలో జరిగిందని కొన్ని ఆధారాలు మనకు తెలియజేస్తున్నాయి.1264 మే నెలలో వారి అంత్యక్రియలు భాను దేవుని పట్టాభిషేకం జరిగిందని తెలియ వస్తుంది.అప్పుడే రామాలయ నిర్మాణం ప్రారంభం అయ్యింది.వీర నరసింహ గజపతి జీవించి ఉన్నప్పుడు చాలావరకు పూర్తయిన నిర్మాణాన్ని భానుదేవులు పూర్తి చేశారని, 1268 సంవత్సరానికి ఇప్పుడు మనం కనిపిస్తున్న దేవాలయం నిర్మాణాలు అందుబాటులోకి వచ్చాయని తెలుస్తోంది.ఎన్నో మహా యుద్ధాలు చేసి, మహోన్నత నిర్మాణాలు కావించిన మహనీయుడు, సింహాచల దేవాలయ పునర్నిర్మాణధనుడు శ్రీ వీర నరసింహదేవా గజపతి వారిని దేవాలయ పునర్నిర్మాణ వార్షికోత్సవ సందర్భంగా గుర్తు చేసుకోవడం మనందరి కనీస బాధ్యత.త్రిక లింగాధిపతి,త్రిమత అనువర్తి అయినా నరసింహుని సేవలో తరించి సింహాచలానికి తన్నుతాను సమర్పించుకున్న నరసింహ గజపతి శతదా స్మరణీయుడు.

తెలుగు నేల పునీతం 'చోళరాజుల పెన్నహోబిలం నరసింహుడు'

మరుగున పడిన చరిత్రకు జీవం బోసిన 'చోళరాజులు

చోళరాజులు తెలుగు నేలను పునీతం చేసిన అపార రాజ్య పరిపాలకులుగా మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించారు.రాజ్యంలో ప్రజలు సుభిక్షముగా,సుఖ శాంతులతో ఫరిడవిల్లాలని భక్తి సంప్రదాయాన్ని కల్పించారు.అట్లా వెలిసిన ఆధ్యాత్మిక నిలయంగా వెలసిన దేవాలయంలో

ఆహ్లాదం,ఆధ్యాత్మికం అదే పెన్నహోబిలం నృసింహుడి పాద స్పర్శతో పులకించిన పవిత్ర స్థలం.భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువుగా పెన్నోబులేసుడికి ఆకు పూజలంటే స్వామి వారికి బహు ప్రీతి.ఆకుపూజ చేయిస్తే 41 రోజుల్లో కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఘనంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 న మహా రథోత్సవం జరుగుతుంది.

ఉరవకొండ ప్రాముఖ్యత

"ఇందుగలడందులేడని సందేహము వలదు" అంటూ సర్వాంతర్యామి అయిన ఆ భగవంతుని గురించి పూర్వం చిన్ని బాలుడు ప్రహ్లాదుడు మనస్ఫూర్తిగా నమ్మి ఆ భగవంతుని అనుగ్రహం పొందటమేగాక,నమ్మినవారిని కాపాడటానికి భగవంతుడు ఏ రూపంలోనైనా,ఏ స్థలంలోనైనా ప్రత్యక్షమవుతాడని నిరూపించాడు.అది పురాణకాలం.నేటికీ భగవంతుడు శంఖ చక్రాలతో, నాలుగు చేతులతో ఎదురుగా ప్రత్యక్షం కాకపోయినా నమ్మినవారికి తన ఉనికిని తెలియబరుస్తూనే ఉన్నాడు.అందుకే భక్తులు భగవంతుని పూర్తి రూపంతోనే కాదు,ఆయనదిగా చెప్పబడే దేనికైనా భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తారు,పూజిస్తారు.అలాంటి ఒక నరసింహ క్షేత్రమే పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రం. ఇక్కడ స్వామి కుడి పాద ముద్ర పైన ఆలయం నిర్మింపబడింది.

క్షేత్రం మహాత్మ్యం

బ్రహ్మాండ పురాణంలో,పద్మ పురాణంలో ప్రస్తావించబడిన ఈ క్షేత్రనికీ,శ్రీ నరసింహస్వామి నవనారసింహ రూపాలతో వెలుగొందే అహోబిల క్షేత్రనికీ అవినాభావ సంబంధం ఉన్నదని చెప్తారు.అక్కడ నరసింహస్వామిది ఉగ్ర రూపం, ఇక్కడ శాంతి నారసింహుడుగా కొలువయ్యాడు.ఈ ఆలయం గోపురం ప్రక్కనే చిన్న గుట్టపై నెలకొల్పిన పెద్ద నరసింహస్వామి విగ్రహం దూరం నుంచే కనిపిస్తాయి.

పురాణాల చరిత్ర

త్రేతా యుగంలో ఈ ప్రాంతమంతా దట్టమైన అరణ్యం.ఋష్యశృంగ మహర్షి,శాంతల పుత్రుడు యాదపి చిన్నతనం నుంచి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్తుడు. ఆయన ఈ కొండపై ఘోర తపస్సు చేశారట.ఆయన తపస్సుకి మెచ్చి స్వామి సాక్షాత్కరిస్తే ఆయన స్వామిని అక్కడ జ్వాల,అహోబిల నరసింహస్వామిగా కొలువు ఉండమని ప్రార్థించాడట. స్వామి ఆయన కోరిక తీర్చాడుట.ద్వాపర యుగంలో ఉద్దాలక మహర్షి ఆశ్రమమిక్కడ ఉండేదిట.ఆ ఆశ్రమానికి సమీపంలో ఒక పెద్ద బిలం ఉండేది.ఆయన శిష్యులకు విద్యని బోధిస్తూ సమీపంలో ఉన్న బిలంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని ధ్యానిస్తూ చాలాకాలం గడిపేవాడు.ఆయన ధ్యాన నిష్టకు ప్రసన్నుడైన స్వామి ఒక రోజు ఆయన స్వప్నంలో సాక్షాత్కరించి అభీష్టమేమిటని అడిగాడుట.మహర్షి స్వామిని అక్కడ కొలువై ఉండమన్నాడుట.అందుకు స్వామి తన కుడి పాద ముద్రను ఆ బిల ముఖ ద్వారమున ప్రతిష్టిస్తానని చెప్పి అదృశ్య మయ్యాడట.మర్నాడు నిద్రలేచిన ఉద్దాలక మహర్షి ఆ బిల ద్వారం వద్దకు వెళ్ళి పరీక్షించగా బిల ముఖద్వారంలో స్వామి కుడి పాద ముద్ర స్పష్టంగా దర్శనమిచ్చిందట.అప్పటి నుంచీ ఆయన ఆ పాదానికి పూజలు చేస్తూ దానికి చిన్న ఆలయాన్ని నిర్మించారు.ఈ పాద ముద్ర స్వామి స్వయంగా వేసినది గనుక ఈ క్షేత్రం పవిత్ర క్షేత్రంగా అనతి కాలంలోనే ప్రసిద్ధికెక్కింది.స్వామి పాదాన్ని పూజిస్తూ భక్తులు స్వామినే పూజించినట్లు భావించేవారు. స్వామి పాదానికి అభిషేకం చేసిన జలం కింద ఉన్న బిలంద్వారా వెళ్ళి దగ్గరలోనే ఉన్న పెన్నానదిలో కలుస్తుందని,ఆ నదిలో స్నానం చేసినవారి పాపాలన్నీ హరించిపోతాయనీ భక్తులు విశ్వసించేవారు.కాలగమనంలో కొంతకాలం ఈ క్షేత్రం మరుగున పడిపోయింది.కానీ స్వామి స్వయంభువుడిగా వెలిసి,ఎంతో మంది ఋషులచేత పూజించబడ్డ పుణ్య క్షేత్రాలు శాశ్వతంగా కనుమరుగు కావు.తిరిగి ఏదోవిధంగా వెలుగులోకి వస్తాయి.తర్వాత కాలంలో క్రీ.శ. 7,8 శతాబ్దాలలో ఈ క్షేత్రం తిరిగి వెలుగు చూసింది.అక్కడికి సమీపంలో ఉన్న గొల్లపల్లె అనే గ్రామం పేరుకు తగ్గట్లే పాడి పశువుల నిలయం.ఆ గ్రామంలో ఒక తెల్ల ఆవు కొండపైగల బిల ముఖద్వారము దగ్గర క్షీరమునిచ్చి వచ్చేది.దాని యజమాని ఆవు పాలివ్వకపోవటంతో ఏమయిందా అని దిగులుపడసాగాడు.ఒక రాత్రి అతని స్వప్నంలో స్వామి సాక్షాత్కరించి ఆ పాలు తానే తాగుతున్నానని,ఆ కొండపై ఒక పుట్ట,దానిపక్కనే బిలము ఉన్నాయని,ఆ బిలము తవ్వితే తను కనబడతానని చెప్పాడు.ఆ ఆసామీ అమితాశ్చర్యంతో స్వామి చెప్పిన ప్రకారం చెయ్యగా అక్కడ జీర్ణస్థితికి చేరిన ఆలయగోపురం,బిలము,బిల ముఖ ద్వారమున స్వామి పాద ముద్ర,కొండకింద భాగంలో నైరుతి దిశలో శ్రీ లక్ష్మీదేవి విగ్రహం కనిపించాయట.ఆ ఆలయాలను పునరుద్ధరించి, నిత్యపూజలు చేశారు.తర్వాత కాలంలో ఆ గొల్లపల్లె జాడ కూడా లేకుండా కాలగర్భంలో కలిసిపోయింది.తర్వాత 9వ శతాబ్దంలో రాజేంద్ర చోళుడనే చోళరాజు ఆ తోవలో వేళ్తూ కాకతాళీయంగా ఈ దేవాలయాన్ని చూశారు.గోపురం ప్రాకారాలతో ఉన్న ఈ ఆలయం పాద ముద్రికపై ఆలయం ఉండటం చూసి ఆశ్చర్యపోయాడట.అప్పటికే ఈ క్షేత్రం పునరుద్ధరంపబడింది గానీ,దానికి కారకులెవరో తెలియదు.రాజేంద్రచోళుడు అప్పటికే తంజావూరులోని బృహదీశ్వరాలయాన్ని నిర్మించాడు.ఆయన పెన్నహోబిలంలో కొండకింద ఉన్న లక్ష్మీదేవి ఆలయ గోపురాన్ని బాగుచేయించి శ్రీ నరసింహస్వామి,లక్ష్మీదేవి, భూదేవిల పంచలోహ ఉత్సవ విగ్రహాలను ఆలయానికి సమర్పించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. 15వ శతాబ్దంలో ఈ పుణ్యక్షేత్రము చాలా వైభవంతో విలసిల్లినది. క్రీ.శ.1565 విజయనగర రాజు, తుళువ సదాశివరాయలు తన దిగ్విజయ యాత్ర ముగించుకుని పెనుగొండ నుంచి రాజధాని విజయనగరానికి వెళ్తూ ఈ క్షేత్రాన్ని దర్శించాడు.కొంత జీర్ణావస్థకి చేరిన ఈ క్షేత్రాన్ని పునరుద్ధరించమని తన సామంత రాజులని ఆజ్ఞాపించాడు.అప్పుడు ఉరగాద్రి (ప్రస్తుతం ఉరవకొండ)ని పాలించే రాజ ప్రతినిధి అప్పలరాజు అయ్యంగార్, ఉదిరిపికొండ రాజప్రతినిధి ఉదిరప్ప నాయుడు ఆలయ ప్రాకారాలని,రాజగోపురాలను, గర్భగుడి గోపురాన్ని ద్రావిడ వాస్తుకళా పద్ధతుల్లో తమ ప్రభువు సదాశివరాయల పేర పునరుద్ధరింప చేశారు.అప్పుడే అప్పలరాజు అయ్యగారి భార్య అమ్మవారి ఆలయాన్ని పూర్తిగా పునరుద్ధరింప చేసినట్లు దేవాలయంలో ఉన్న శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది. రాజ ప్రతినిధులిద్దరూ నాలుగువైపుల గోపురాలకి మెట్లు ఏర్పాటు చేశారు. వీటిలో దక్షిణ దిశలోని గోపురం కొంచెం చిన్నదిగా ఉంటుంది. ఈ గోపురం చిన్నదిగా ఉండటానికి కారణం తెలియదు.దీనిని పాలగోపురం అంటారు.ఒక గొల్ల వనిత పాలు అమ్మగా వచ్చిన డబ్బుతో ఈ గోపురాన్ని నిర్మింప చేసినదని ప్రజలు చెప్పుకుంటారు.ఉదిరప్పనాయుడు ఆలయ పునరుద్ధరణతో బాటు దాదాపు 50 అడుగుల ఎత్తున్న ఏకశిలా దీపస్తంభమును, సదాశివరాయల దిగ్విజయ యాత్రకు గుర్తుగా మరొక ఏకశిలా స్తంభమును స్వామి గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టింప చేశాడు.ఇప్పటికీ వీటిని చూడవచ్చు.ఈ దీప స్తంభములో ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అఖండ జ్యోతిని వెలిగిస్తారు.ఈ క్షేత్రంలో స్వామి ధూప,దీప, నైవేద్యాలకు,పాలనా ఖర్చుకు, రెండువేల ఎకరాలున్న పెన్నహోబిల గ్రామాన్ని సదాశివరాయలు దానం చేసినట్లు ఆలయంలో ఉన్న శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది. క్రీ.శ.1979లో శ్రీలక్ష్మీనరసింహస్వామి పాదముద్రకు పైభాగమున శ్రీ లక్ష్మీనరసింహస్వామి శిలా విగ్రహాన్ని ప్రతిష్టించారు.అప్పటినుంచి, ఈ క్షేత్ర మహిమలు ద్విగుణీకృతమయ్యాయని భక్తులు భావిస్తున్నారు.

స్వామి వారి విశేషాలు

స్వామి కొండ కింద ఉన్న శ్రీ లక్ష్మీదేవి ఆలయంలో అమ్మవారి ముందు ఒక పుట్ట శిల ఉన్నది.దీనిని భక్తులు భూదేవిగా ఆరాధిస్తూంటారు. ఉగ్ర నరసింహస్వామి శాంతించి,చెంచు లక్ష్మితో వన విహారం చేస్తుండగా భూదేవి ఖిన్నురాలై, భూగర్భాన కృంగి పోసాగిందిట. అప్పుడు స్వామి ఆమె శిగబట్టి బయటకి లాగాడట. పుట్టుశిలకు ఒకవైపు కొప్పున్నట్లు ఎత్తుగా కనబడుతుంది.ఇక్కడే ఎత్తయిన పీఠంపై లక్ష్మీదేవిని ప్రతిష్టించారు.స్వామి పాదముద్రకింద బిలం ఉన్నది. ఈ బిల మార్గము క్షేత్రానికి పడమటదిక్కులో ప్రవహిస్తున్న పెన్నానదిదాకా ఉన్నదని భావిస్తారు.స్వామి పాదానికి అభిషేకము చేసిన జలము ఆ బిలంద్వారా వెళ్ళి పెన్నానదిలో కలుస్తుందనీ,అందుకే ఈ నదీ స్నానం సకల పాపహరమని నమ్మకం.ఈ జలం క్షేత్రానికి దిగువభాగంలో నైరుతి దిశలో ఉన్న జువ్విచెట్టు ఊడలలో ఊట జలరూపంగా ఎంతో కాలం నుంచీ ప్రవహిస్తూ బసవన్న కోనేరులో పడుతోంది.ఈ క్షేత్రానికి వచ్చే భక్తులు ఈ కోనేటిలో స్నానంచేస్తే అన్ని రకాల రుగ్మతలూ పోతాయని నమ్ముతారు.ఈ క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే ప్రయత్నంలో అప్పటి జిల్లా కలెక్టరు సోమేష్ కుమార్ నృసింహావతారం ఆవిర్భావాన్ని తూర్పు ద్వారం పక్కన రహదారికి ఎదురుగా నిర్మింప చేశారు.ఈ విగ్రహాలు దూరంనుంచే దర్శించవచ్చు.2007లో జరిగిన ఒక సంఘటన స్వామి అనంతలీలలు తెలియజెయ్యటమే గాక భగవంతుడు కుల మతాలకు అతీతుడని తెలియజేస్తుంది.ఒక ముస్లిం వ్యక్తి కుమారుడికి హటాత్తుగా రెండుకాళ్ళు చచ్చుపడి ఎన్ని వైద్యాలు చేయించినా ఫలితంలేకపోయింది.మిత్రుల సలహామీద ఆయన కొడుకుని ఎత్తుకుని,పెన్నహోబిల స్వామిని దర్శించి బసవన్న కోనేటి జలాన్ని నాలుగు వారాలు పిల్లవాడికి తాగించాడుట.అయిదవవారం అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఆ పిల్లవాడు తనంతతాను మెట్లెక్కి స్వామి దర్శనం చేసుకున్నాడని చెబుతుంటారు.

స్వామివారికి ఆకు పూజ అంటే ప్రీతి

ఇక్కడ కొలువైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ఆకు పూజలంటే బహుప్రీతి అంటారు.స్వామివారికి ఆకుపూజలు కట్టించి మొక్కులు నివేదిస్తే 41 రోజుల్లో కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.అదేవిధంగా ఉద్భవ లక్ష్మీఅమ్మవారిని ప్రసన్నం చేసుకొనే విధంగా అవివాహితులు,సంతానహీనులు పట్టువస్త్రాలను సమర్పించి కుంకుమార్చనలు చేస్తే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

భగిరి గుండ్ల ప్రాముఖ్యత

స్థానిక దేవస్థానం నుంచి రెండు కి.మీ దూరంలోఉన్న భగిరిగుండ్ల అటవీప్రాంతంలో ఉగ్ర నరసింహస్వామి వెలసి ఉన్నారు.ఉగ్రనరసింహస్వామి పరమ భాగవతోత్తముడైన ప్రహ్లాదుని ప్రార్థనలకు శాంతించి చెంచులక్ష్మిని తన వెంటబెట్టుకొని వన విహారంగా వ్యాహళికి ఈ అరణ్య ప్రాంతానికి వచ్చి వరాహ రూపంలో ఉన్న ఒక రాక్షసున్ని తరిమితరిమి భగిరిగుండ్లపై సంహరించినట్లు తెలుస్తోంది.అందుకు సంబంధించిన ఆనవాళ్లు ఇక్కడ ఇప్పటికీ కనబడతాయి.స్వామివారికి బ్రహ్మ రథోత్సవం తర్వాత రెండవ రోజున భక్తులు వచ్చి పూజలు చేస్తారు.క్షేత్రంలో చూడదగిన ప్రదేశాలు

లక్ష్మమ్మ కోనేరు,అక్కడ ఉన్నరెండు జలపాతాలు, చెట్లతొర్రల నుంచి వచ్చేనీరు, అందంగా నిర్మించిన పాలగోపురం భక్తులను సందర్శకులను ఎంతో ఆకర్షిస్తోంది.ఇలా ఒకవైపు పుణ్యక్షేత్రంగా,అటు పర్యాటక క్షేత్రంగా భక్తులను ప్రజలను విశేషంగా ఆకట్టుకొంటోంది పెన్నహోబిలం.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు

పెన్నహోబిలం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో నేటి నుంచి మే13 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో విజయ్ కుమార్,ఆలయ అర్చకులు ద్వారకానాథ్, బాలాజీ స్వామి తెలిపారు. మంగళవారం (02 వతేది) అమిద్యాల గ్రామం నుండి పెన్నహోబిలంకు మేళా తాళాల మధ్య ఉత్సవ విగ్రహాలను తీసుకురావడం జరుగుతుందన్నారు.03న ఉదయం ధ్వజారోహణం అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.10 న బ్రహ్మరథోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వాహన సేవల వివరాలు

అనంతరం రాత్రికి ప్రాకారోత్సవం.ఉదయం10:00 గంటలకు సింహ వాహనోత్సవం,సాయంత్రం చంద్రప్రభ వాహనోత్సవం,ఉదయం గో వాహనోత్సవం సాయంత్రం శేష వాహనోత్సవం,హంస వాహనోత్సవం,హనుమంత వాహనోత్సవం,గరుడ వాహనోత్సవం,రాత్రికి కల్యాణోత్సవం,ఉదయం సూర్యప్రభ వాహనోత్సవం,సాయంత్రం ఐరవత వాహనోత్సవం.

బ్రహ్మ రథోత్సవం

మడుగుతేరు,సాయంత్రం మహారథోత్సవం,రాత్రికి దుళోత్సవం.రాత్రి అశ్వవాహనోత్సవం,అనంతరం పార్వేటి ఉత్సవం,ఉదయం వసంతోత్సవం,రాత్రికి శయనోత్సవం,శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను తిరిగి అమిద్యాల గ్రామానికి తీసుకెళ్లడంతో బ్రహ్మత్సవాలు ముగిస్తాయి.ఇలా మరుగున పడిన చరిత్రకు సజీవ సాక్ష%శీ%గా చోళరాజులు మనకు తెలుగు నేలపై చెరగని ముద్రలు వేశారనడంలో సందేహమే లేదు.







తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు..

వెండి కూడా డౌన్



అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావంతో బంగారం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఆదివారం ఉదయం 6 గంటల సమయానికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,620గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,26,150గా ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,03,220గా పలుకుతోంది.మరోవైపు వెండి ధరలు కూడా గణనీయంగా తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.1,95,000గా ఉంది. బంగారం, వెండి ధరల్లో మార్పులు కొనుగోలుదారులు, వ్యాపార వర్గాలపై ప్రభావం చూపుతున్నాయి.తెలంగాణలోని హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,620గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,26,150గా ఉంది. 18 క్యారెట్ల ధర రూ.1,03,220గా నమోదైంది.ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం, అమరావతి, కాకినాడ, తిరుపతి నగరాల్లోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో చెన్నై, ముంబై, కోల్‌కతా, కేరళం, పుణెలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,37,620గా ఉంది. ఢిల్లీలో మాత్రం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,37,770గా, 22 క్యారెట్ల ధర రూ.1,26,300గా నమోదైంది. నగరాలను బట్టి ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు చేసే ముందు స్థానిక ఆభరణాల దుకాణాల్లో తాజా ధరలను తెలుసుకోవడం మంచిది.

కాలుష్య బీమా క్లెయిమ్‌లు 4.3 రెట్లు పెరుగుదల

: దేశంలో కాలుష్య సంబంధిత ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన ఆరోగ్య బీమా క్లెయిమ్‌లు భారీగా పెరిగాయి. గత మూడేళ్లలో ఇలాంటి క్లెయిమ్‌లు 4.3 రెట్లు పెరిగినట్లు బీమా మార్కెట్ సంస్థ పాలసీబజార్ నివేదిక వెల్లడించింది. మొత్తం క్లెయిమ్‌లలో గుండె, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల వాటా ఏకంగా 78 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. నివేదిక ప్రకారం.. మొత్తం క్లెయిమ్‌లలో గుండె సంబంధిత వ్యాధులకు 43.5 శాతం వాటా ఉండగా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు 35 శాతం, న్యుమోనియాకు 11.2 శాతం వాటా ఉంది. వయసుల వారీగా చూస్తే 31-55 ఏళ్ల ఉద్యోగులు అత్యధికంగా 59 శాతం క్లెయిమ్‌లు చేశారు. సీనియర్ సిటిజన్ల వాటా 31 శాతంగా ఉంది. 21-30 ఏళ్ల యువత 6.7 శాతం, 20 ఏళ్లలోపు పిల్లలు 3.7 శాతం క్లెయిమ్‌లు నమోదు చేశారు. మొత్తంగా ఉద్యోగులు, వృద్ధుల వాటానే దాదాపు 90 శాతానికి చేరింది.నగరాల వారీగా ఢిల్లీలో అత్యధికంగా 8,093 క్లెయిమ్‌లు నమోదయ్యాయి. ఆ తర్వాత పుణె, బెంగళూరు, ముంబై, హైదరాబాద్ నగరాలు ఉన్నాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచి వచ్చిన క్లెయిమ్‌లు మొత్తం సంఖ్యలో 55 శాతం ఉండటం గమనార్హం. కాలుష్య ప్రభావం ఎక్కువగా ఉండే అక్టోబరు నుంచి మార్చి మధ్య కాలంలోనే అత్యధిక క్లెయిమ్‌లు నమోదయ్యాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం క్లెయిమ్‌లలో దాదాపు 56 శాతం ఈ ఆరు నెలల్లోనే వచ్చినట్లు నివేదిక తెలిపింది. మరోవైపు క్లెయిమ్‌ల చెల్లింపులు 4.5 రెట్లు పెరిగి రూ.241.6 కోట్లకు చేరాయి. ఒక్కో క్లెయిమ్‌కు సగటున రూ.62,662 చెల్లించినట్లు వెల్లడించింది.



వడ్డీరేట్ల పెంపుపై ఎస్‌బీఐ కీలక అంచనా

రిజర్వ్ బ్యాంక్ డిసెంబరులో నిర్వహించనున్న ద్రవ్య పరపతి విధాన సమీక్షలోనూ వడ్డీరేటును 0.25 శాతం పెంచే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఆర్థిక పరిశోధన విభాగం అంచనా వేసింది. గతంలో 0.50 శాతం పెంపు ఉంటుందని భావించినప్పటికీ.. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆ అంచనాను సగానికి తగ్గించింది. బాహ్య ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటం, విదేశీ పెట్టుబడుల ప్రవాహం తిరిగి పెరగడం, రూపాయిపై ఒత్తిడి తగ్గడం ఇందుకు ప్రధాన కారణాలుగా పేర్కొంది.రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించిన 6 శాతం పరిమితిని మించి ద్రవ్యోల్బణం నమోదవుతున్నప్పటికీ ఎస్‌బీఐ తన అంచనాను సవరించడం గమనార్హం. డిసెంబరులో చేపట్టే వడ్డీరేట్ల పెంపే ప్రస్తుత దశలో చివరిది కావచ్చని తన నివేదికలో అభిప్రాయపడింది. నవంబరులో ద్రవ్యోల్బణం 6 శాతానికి పైగా నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ.. ఆ తర్వాత క్రమంగా తగ్గుతుందని అంచనా వేసింది.దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత రిజర్వ్ బ్యాంక్ అక్టోబరులో కీలక పాలసీ వడ్డీరేటును 0.25 శాతం పెంచి 5.50 శాతానికి చేర్చింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, రూపాయి బలహీనత, ముడిచమురు ధరల పెరుగుదల నేపథ్యంలో మరిన్ని వడ్డీరేట్ల పెంపులు ఉండవచ్చని అప్పట్లో సంకేతాలిచ్చింది. అయితే తాజాగా రూపాయిని స్థిరీకరించేందుకు రిజర్వ్ బ్యాంక్ చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలనిచ్చాయని ఎస్‌బీఐ నివేదిక పేర్కొంది.అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 94 కంటే దిగువకు చేరడంతో పాటు నగదు లభ్యతపై ఒత్తిడి కూడా తగ్గిందని తెలిపింది. అక్టోబరు చివరి వారంలో 5.8 శాతానికి చేరిన కాల్ మనీ రేటు.. ఆ తర్వాత మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు అయిన 5.44 శాతం కంటే దిగువకు తగ్గినట్లు వెల్లడించింది. ఈ పరిణామాలు వడ్డీరేట్ల పెంపుపై అంచనాలను మార్చుకునేందుకు దోహదపడ్డాయని వివరించింది.



కివీస్‌పై భారత్ ఘన విజయం..

ఏడేళ్ల రికార్డు బద్దలు

న్యూజిలాండ్ గడ్డపై భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఐదో వన్డేలో ఆతిథ్య జట్టును 22 పరుగుల తేడాతో ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌లో తడబడిన టీమిండియా 209 పరుగులకే ఆలౌటైనా.. బౌలింగ్‌లో అద్భుతంగా రాణించి కివీస్‌ను 187 పరుగులకే కట్టడి చేసింది. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో 48.1 ఓవర్లలోనే న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ముగిసింది. ఈ విజయంతో సొంతగడ్డపై వరుసగా ఏడేళ్లుగా కొనసాగుతున్న న్యూజిలాండ్ ద్వైపాక్షిక వన్డే సిరీస్ విజయాల పరంపరకు భారత్ తెరదించింది.బ్యాటింగ్‌లో తడబడిన టీమిండియాటాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తొలి ఎనిమిది ఓవర్లలోనే మాథ్యూ ఫిషర్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరారు. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా షార్ట్ బాల్‌ను ఎదుర్కోలేక వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో భారత జట్టు ఒత్తిడిలో పడింది.ఈ దశలో ఇషాన్ కిషన్, అక్షర్ పటేల్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఇద్దరూ చెరో 46 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచారు. అయితే అర్ధశతకానికి నాలుగు పరుగుల దూరంలోనే వెనుదిరగడం భారత్‌కు నిరాశ కలిగించింది. ముఖ్యంగా ఇషాన్ కిషన్ కీలక సమయంలో జాకబ్ డఫీ బౌలింగ్‌లో మాథ్యూ ఫిషర్‌కు క్యాచ్ ఇచ్చి పెటయ్యాడు. మిడిలార్డర్ కూడా పెద్దగా రాణించకపోవడంతో భారత్ భారీ స్కోరు సాధించలేకపోయింది.చివర్లో మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ విలువైన పరుగులు జోడించారు. అర్ష్‌దీప్ కేవలం నాలుగు బంతుల్లోనే రెండు సిక్సర్లతో 14 పరుగులు సాధించాడు. సిరాజ్ కూడా బౌండరీలు, సిక్సర్‌తో మెరిశాడు. దీంతో భారత్ స్కోరు 200 పరుగుల మార్కును దాటింది. చివరకు 42.1 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్, జాకబ్ డఫీ చెరో మూడు వికెట్లు పడగొట్టగా.. మాథ్యూ ఫిషర్ రెండు వికెట్లు తీశాడు.

ఆరంభం నుంచే కివీస్‌పై ఒత్తిడి

210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు భారత పేసర్లు ఆరంభంలోనే షాకిచ్చారు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో నిక్ కెల్లీ 24 పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత ఫిన్ అలెన్‌ను మహమ్మద్ సిరాజ్ అద్భుతమైన బంతితో పెవిలియన్‌కు పంపాడు. షార్ట్ లెంగ్త్‌లో వచ్చిన బంతిని ఆడే ప్రయత్నంలో అలెన్ విఫలమవడంతో ఆఫ్ స్టంప్ ఎగిరిపోయింది.అయితే భారత ఫీల్డింగ్‌లో కొన్ని తప్పిదాలు చోటుచేసుకున్నాయి. విరాట్ కోహ్లీ స్లిప్‌లో డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్ ఇచ్చిన క్యాచ్‌ను వదిలేయగా.. యశ్ ఠాకూర్ కూడా మైఖేల్ బ్రేస్‌వెల్ ఇచ్చిన అవకాశాన్ని అందుకోలేకపోయాడు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ఫాక్స్‌క్రాఫ్ట్, బ్రేస్‌వెల్ ప్రయత్నించారు. నాలుగు వికెట్లు కోల్పోయి 83 పరుగుల వద్ద ఉన్న న్యూజిలాండ్‌ను ఆదుకునేందుకు ఐదో వికెట్‌కు భాగస్వామ్యం నెలకొల్పారు. ఫాక్స్‌క్రాఫ్ట్ 42 బంతుల్లో 31 పరుగులు చేయగా.. బ్రేస్‌వెల్ 33 బంతుల్లో 19 పరుగులు సాధించాడు.వీరి భాగస్వామ్యాన్ని జెకిబ్ నబీ విడదీశాడు. బ్రేస్‌వెల్ ఇచ్చిన క్యాచ్‌ను నామన్ ధీర్ అందుకోవడంతో కివీస్ ఐదో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాతి ఓవర్లోనే యశ్ ఠాకూర్ తన అరంగేట్ర వన్డేలో తొలి వికెట్ సాధించాడు. ఫాక్స్‌క్రాఫ్ట్‌ను బౌల్డ్ చేసి న్యూజిలాండ్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు. దీంతో 119 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది.



అర్ష్‌దీప్ విజృంభణ.. 187కే కివీస్ ఆలౌట్

ఆ తర్వాత కెప్టెన్ మిచెల్ సాంట్నర్, క్రిస్టియన్ క్లార్క్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. సాంట్నర్ 31 బంతుల్లో రెండు సిక్సర్లతో 24 పరుగులు చేశాడు. అయితే నామన్ ధీర్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయి అర్ష్‌దీప్ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరోవైపు క్రిస్టియన్ క్లార్క్ 35 బంతుల్లో 16 పరుగులు చేసి పోరాడినా ఫలితం లేకపోయింది. అర్ష్‌దీప్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్‌కు క్యాచ్ ఇచ్చి అతడు పెటయ్యాడు.చివరి ఓవర్లలో కివీస్ టెయిలెండర్లు బ్లెయిర్ టిక్నర్, జాకబ్ డఫీ కొంత ప్రతిఘటించినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో డఫీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. చివరకు 48.1వ ఓవర్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించిన టిక్నర్ బంతిని మిస్ కావడంతో వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ స్టంపౌట్ చేశాడు. దీంతో న్యూజిలాండ్ 187 పరుగులకే ఆలౌటైంది. భారత్ 22 పరుగుల తేడాతో విజయం సాధించింది.
భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 30 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లు సాధించగా.. అక్షర్ పటేల్, యశ్ ఠాకూర్, జెకిబ్ నబీ, నామన్ ధీర్ తలో వికెట్ తీశారు.

ఏడేళ్ల ఆధిపత్యానికి బ్రేక్

ఈ విజయంతో న్యూజిలాండ్ సొంతగడ్డపై వరుసగా కొనసాగుతున్న 11 ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ల విజయాల పరంపరకు భారత్ అడ్డుకట్ట వేసింది. 2019లో చివరిసారిగా భారత్ చేతిలోనే న్యూజిలాండ్ స్వదేశంలో వన్డే సిరీస్ కోల్పోయింది. మళ్లీ ఏడేళ్ల తర్వాత అదే ప్రత్యర్థి చేతిలో ఓటమి ఎదురైంది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ విభాగం ఆశించిన స్థాయిలో రాణించకపోయినా.. బౌలర్లు సమష్టిగా పోరాడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు.

ఓటీటీలోకి 'క్రేజీ కళ్యాణం'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



టాలీవుడ్ యువ కథానాయిక అనుపమ పరమేశ్వరన్, నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రల్లో నటించిన కుటుంబ వినోద చిత్రం 'క్రేజీ కళ్యాణం'. భద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నరేశ్, అఖిల్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. థియేటర్లలో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది.ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఆహా'లో నవంబరు 20, 2026 నుంచి ఈ సినిమా ప్రసారం కానుంది. తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి అందుబాటులోకి రానుంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా వినోదభరితంగా రూపొందిన ఈ చిత్రాన్ని ఇంటి నుంచే వీక్షించే అవకాశం కలగనుంది. దీంతో ఓటీటీ విడుదల కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

'హే కన్నమ్మ'గా మారిన కొత్త ప్రేమకథ!



ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో నూతన దర్శకుడు శశికుమార్ ఎం తెరకెక్కిస్తున్న సంగీతభరిత ప్రేమకథా చిత్రం 'హే కన్నమ్మ'. తొలుత 'ఆకాశం దాటి వస్తావా' అనే పేరుతో ప్రకటించిన ఈ సినిమాకు కథ, సంగీతానికి తగినట్లుగా 'హే కన్నమ్మ'గా పేరు మార్చారు. తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను పెంచుతోంది.ప్రముఖ నృత్య దర్శకుడు యశ్వంత్ (యశ్ మాస్టర్) ఈ చిత్రంతో కథానాయకుడిగా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమవుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో గుర్తింపు పొందిన నృత్యకారిణి ధనశ్రీ వర్మ కథానాయికగా తెలుగు తెరపై అడుగుపెడుతున్నారు. టీజర్‌లో నృత్యం, సంగీతానికి పెద్దపీట వేసినట్లు స్పష్టమవుతోంది. ప్రేమ, అనురాగాల నేపథ్యంలో సాగే ఈ కథలో ఆకట్టుకునే దృశ్యాలు, సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.ఈ చిత్రాన్ని నవంబరు 27, 2026న థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. టీజర్‌తో ఆసక్తి పెంచిన 'హే కన్నమ్మ' ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.



మమ్ముట్టిపై అభిప్రాయం మార్చుకున్న ధనుష్!

సినీ రంగంలో కొందరు నటులను మొదటిసారి కలిసినప్పుడు ఏర్పడిన అభిప్రాయాలు.. వారితో ఎక్కువ సమయం గడిపిన తర్వాత మారిపోతుంటాయి. అలాంటి అనుభవాన్నే ప్రముఖ తమిళ నటుడు ధనుష్ తాజాగా పంచుకున్నారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టిని తొలిసారి కలిసినప్పుడు ఆయనపై తనకు ఎలాంటి అభిప్రాయం కలిగిందో, ఇప్పుడు అది ఎలా మారిందో వివరించారు.ధనుష్, మమ్ముట్టి 2013లో విడుదలైన మలయాళ చిత్రం 'కమ్మత్ అండ్ కమ్మత్'లో తొలిసారి కలిసి నటించారు. ఈ సినిమాతోనే ధనుష్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. అయితే ఇందులో ఆయన అతిథి పాత్రలో కనిపించడంతో మమ్ముట్టితో కలిసి పనిచేసే అవకాశం కేవలం రెండు రోజులు మాత్రమే దక్కింది. ఆ కొద్దిపాటి పరిచయంలో మమ్ముట్టి కాస్త గంభీరంగా, కఠినంగా కనిపించారని ధనుష్ గుర్తుచేసుకున్నారు. దీంతో ఆయన వ్యక్తిత్వంపై అప్పట్లో తనకు కొంత అపార్థం ఏర్పడిందని తెలిపారు.తాజాగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న 'ఓం' సినిమా కోసం వీరిద్దరూ మరోసారి కలిసి పనిచేస్తున్నారు. ఈ చిత్రీకరణలో భాగంగా మమ్ముట్టితో మూడు రోజులు గడిపిన తర్వాత ఆయనపై తన అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని ధనుష్ చెప్పారు. మమ్ముట్టి ఎంతో ఆప్యాయంగా, వినయంగా, నిరాడంబరంగా ఉంటారని ప్రశంసించారు. ఇతరులకు సహాయం చేయాలనే మంచి మనస్తత్వం ఆయనదని, చిత్రీకరణ సమయంలో అందరితో సరదాగా ఉంటారని పేర్కొన్నారు. మమ్ముట్టి అసలైన 'థగ్ లైఫ్' అని కొనియాడారు. ఆయన వ్యక్తిత్వాన్ని మరింతగా అర్థం చేసుకునేందుకు పలు ఇంటర్వ్యూలు కూడా చూశానని వెల్లడించారు. ఈ ఇద్దరు దిగ్గజ నటులు కలిసి నటిస్తున్న 'ఓం' చిత్రం నవంబరు 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. వీరి కలయిక వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

పది రోజుల్లో 'రామాయణం'కు రూ.1,228 కోట్లు!

నితీశ్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, యశ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'రామాయణం' చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. నవంబరు 5న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా కేవలం పది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.1,228 కోట్ల వసూళ్లను సాధించింది. విడుదలైన అన్ని ప్రాంతాల్లోనూ మంచి ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది.వాల్మీకి రామాయణం ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటించారు. ఇప్పటివరకు భారత్‌లో రూ.819.50 కోట్ల స్థూల వసూళ్లు సాధించగా, విదేశీ మార్కెట్ల నుంచి రూ.408.50 కోట్లు రాబట్టింది. దేశీయంగా నికర వసూళ్లు రూ.685.60 కోట్లకు చేరాయి. పదో రోజైన ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ.72.90 కోట్ల నికర వసూళ్లు సాధించడం విశేషం.భాషల వారీగా చూస్తే హిందీ వెర్షన్ రూ.527.25 కోట్లు, కన్నడ వెర్షన్ రూ.57.35 కోట్లు, తెలుగు వెర్షన్ రూ.44.90 కోట్లు, తమిళ వెర్షన్ రూ.29.65 కోట్లు, మలయాళ వెర్షన్ రూ.26.45 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మొదటి భాగం నవంబరు 5న విడుదలైంది. రెండో భాగాన్ని 2028 దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేసింది.



బన్నీ నోటి నుంచి 'రాకా' అప్‌డేట్ వస్తుందా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. కోలీవుడ్ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం గోప్యంగా ఉంచడంతో అభిమానులు కొత్త సమాచారం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో జరగనున్న 'ఆకాశంలో ఒక తార' సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరుకానుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఈ వేడుకలో బన్నీ ఏం మాట్లాడతారు? తన తాజా సినిమాల గురించి ఏమైనా విశేషాలు వెల్లడిస్తారా? అనే చర్చ మొదలైంది. ముఖ్యంగా అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రాకా' సినిమా గురించి ఏదైనా కీలక సమాచారం పంచుకుంటారా అని అభిమానులు ఆశిస్తున్నారు. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ చిత్రంపై మొదటి నుంచే ఆసక్తి నెలకొంది. భారీ దృశ్యాలు, యాక్షన్ సన్నివేశాలు, వాణిజ్య అంశాలతో సినిమాలను తెరకెక్కించడంలో అట్లీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సినిమాలో బన్నీని ఎలాంటి పాత్రలో చూపించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం అల్లు అర్జున్ 'రాకా' చిత్రీకరణలో నిమగ్నమై ఉన్నారు. అయితే కథ, పాత్రలు, ఇతర నటీనటుల వివరాలను చిత్ర బృందం వెల్లడించడం లేదు. దీంతో అభిమానులు ప్రతి చిన్న సమాచారం కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు బన్నీ తదుపరి చిత్రం 'ఏఏ23'పైనా అంచనాలు పెరుగుతున్నాయి. కోలీవుడ్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో అల్లు అర్జున్ ఈ సినిమా చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. లోకేశ్ తనదైన యాక్షన్ కథలు, ప్రత్యేకమైన చిత్రీకరణ శైలితో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఇద్దరి కలయికలో ఎలాంటి సినిమా రాబోతోందన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ప్రీ రిలీజ్ వేడుకలో 'రాకా', 'ఏఏ23' చిత్రాలకు సంబంధించి బన్నీ ఏదైనా కొత్త విషయం వెల్లడిస్తారేమోనని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No.